కలెక్టరేట్ కొత్త అందాలు..

గ్రీనరీ పెంపు, గార్డెనింగ్‌తో సరికొత్త రూపు



ఫౌంటెన్ చుట్టూ ఏర్పాటు చేసిన పలు రకాల మొక్కలు

సమీకృత జిల్లా కలెక్టరేట్ పచ్చదనంతో ఆకట్టుకుంటోంది. గార్డెనింగ్‌తో కొత్త అందాలు సంతరించుకుని ఆహ్లాదకర వాతావరణంలో చూపరులను ఆకర్షిస్తోంది. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక చొరవతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యాన ఫౌంటెన్, ఆవరణ చుట్టూ అలంకరణ మొక్కలు నాటడంతో పాటు గార్డెన్, కార్యాలయం ముందుభాగం పూల కుండీలలో మొక్కలు ఉంచారు. ఇక్కడ పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్సొర, టోపియరీ-ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హెలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేనేలియ వేరిగేటెడ్, ట్యూబ్ రోజ్-డబల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రిసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి దాదాపు 12 వేలకు పైగా మొక్కలను ఏర్పాటు చేయడం విశేషం. – ఖమ్మం సహకారనగర్



కలెక్టరేట్ దారి పక్కన నాటిన మొక్కలు



కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన పూలకుండీలు



కలెక్టరేట్ లోపల పూలకుండీలు

క్లుప్తంగా

విద్యార్థుల సృజనాత్మకత అద్భుతం



సర్టిఫికెట్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్

ఖమ్మంసహకారనగర్: విద్యార్థుల ప్రదర్శనలు వారిలోని సృజనాత్మకతను తెలియజేస్తుందని, వారి అభిరుచి అత్యద్భుతం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు. ఆదివారం ఖమ్మంలో కార్నర్ కార్నివాల్ ఆధ్వర్యాన విద్యార్థుల శాస్త్రీయ నైపుణ్య ప్రదర్శనలు ఏర్పాటు చేయగా.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొని పలు ప్రదర్శనలు చేశారు. ఈనేపథ్యాన అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడి వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ఎంపీ వితరణ

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడులో శ్రీఅలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి ప్రతిష్ఠా మహోత్సవం ఈ నెల 3న నిర్వహించనుండగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి రూ.50వేలు వితరణ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా నేత కె.చంద్రశేఖర్ ఆలయ కమిటీ బాధ్యులకు ఆదివారం నగదును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, కూర్మారావు, ఎం.శేఖర్‌గౌడ్, పంతులునాయక్, రామయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం

కూసుమంచి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలను ముంచి కార్పొరేట్‌లను బాగు చేసేలా ఉందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి రమేష్ విమర్శించారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యాన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. అనంతరం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ బడ్జెట్ అంకెల గారడీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, ఎడవెల్లి రమణారెడ్డి, మల్లెల హన్మంతరావు, గంగాధర్, శీలం గురుమూర్తి, రాధాకృష్ణ, కర్ణబాబు, గన్యానాయక్, వీరారెడ్డి, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ గది ప్రారంభం

నేలకొండపల్లి: మండలంలోని కోనాయిగూడెంలో తిగుళ్ల నర్సయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు దేవాలయంలో నిర్మించిన గదులను ఆదివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, మాజీ సర్పంచ్ పుల్లమ్మ, కన్నారెడ్డి, విజయ్‌బాబు, ఆనంద్‌రెడ్డి, సురేష్, ముత్తయ్య, పాల్గొన్నారు.

మంచుకొండ విద్యార్థిని ప్రతిభ

రఘునాథపాలెం: హైదరాబాద్‌లో విశ్వం ఎడ్యుటెక్(ఇంటర్నేషనల్) ఆధ్వర్యాన ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో మండలంలోని మంచుకొండ విద్యార్థిని చారుశీల మూడవ బహుమతి సాధించినట్లు శ్రీ ఆదిత్య గాయంత్రి స్కూల్ కరస్పాండెంట్ చిన్నం వెంకమరాజు తెలిపారు. ఈమేరకు విద్యార్థినిని కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయురాలు, విద్యార్థులు అభినందించారు.

జీతం ఇప్పించండి

ఖమ్మంసహకారనగర్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకాలపు జీతం ఇప్పించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం వైరాలో ఎస్టీఎఫ్ నేతలు కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు మాట్లాడుతూ.. విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతం ఇప్పించాలని, ఆర్థికేతర విషయాల పరిష్కారం చేయాలని కోరారు. పే స్కేల్ కోసంవెంటనే సబ్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తాం

ఖమ్మంమయూరిసెంటర్: భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో జర్నలిస్టుల మూడు యూనియన్లు, హౌసింగ్ సొసైటీ నేతలు మంత్రిని మర్యాదపూర్వంగా కలిసి ఇళ్ల స్థలాల సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేస్తుందని, ఖమ్మం జిల్లా నుంచే ఈ ప్రక్రియ మొదలు పెడతామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసిన ఆయన భవిష్యత్‌లో కూడా ఇదే సహకారాన్ని కొనసాగిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కనకం సైదులు, ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, యూనియన్ నేతలు మాటేటి వేణుగోపాల్, నలజాల వెంకట్రావు, వెన్నబోయిన సాంబశివరావు, వెలుగు ప్రశాంత్ రెడ్డి, పి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న యూనియన్లు, హౌసింగ్ సొసైటీ బాధ్యులు

వైభవంగా విగ్రహ, ధ్వజస్తంభం ప్రతిష్ఠా మహోత్సవం

నేలకొండపల్లి: మండలంలోని కోనాయిగూడెంలో శ్రీ చిట్టి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం గ్రామాలకు చెందిన వారు ఈ మహోత్సవం నిర్వహించగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి విరాళం అందించారు. ఈనేపథ్యాన మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, ఆలయ అర్చకులు మంత్రిని సన్మానించారు. ఆలయ అర్చకుడు ఇంగువ రామకృష్ణ, పెద్దలు రేగూరి శ్రావణ్‌కుమార్, వడ్డె జగన్, తిగుళ్ల భాస్కర్, కొమ్మినేని విజయ్‌బాబు, తోట సురేష్, పగడాల సైదులు, చంద్రు ఆనందరెడ్డి, కస్తాల నాగరాజు, బోయినపల్లి ఏడుకొండలు, పాకనాటి కన్నారెడ్డి, బిందె ముత్తయ్య, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విస్తృత పర్యటన

కూసుమంచి/నేలకొండపల్లి: పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కూసుమంచికి చెందిన అర్చకుడు దేవులపల్లి శివరామయ్య శర్మ, ఆడెపు వెంకన్న, కిష్టాపురం గ్రామానికి చెందిన కాసర్ల వీరస్వామి, అగ్రహారం గ్రామానికి చెందిన కర్ల వెంకటేశ్వరరావు, మల్లెల కిరణ్ కుటుంబాలను పరామర్శించారు.అనంతరం ధర్మాతండా వద్ద గల శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయం వద్ద మాలధారులకు అన్నదానం నిమిత్తం రూ.50వేల ఆర్థిక సాయమందించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, నాయకులు ఇంటూరి శేఖర్, మల్లీడు వెంకన్న, నూకల మల్లయ్య, కిషన్, బాలకృష్ణ, ఉపేందర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే నేలకొండపల్లి మండలం బుద్ధారంలో సామినేని వెంకయ్య ఇటీవల మృతిచెందగా.. ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ సామినేని శిరీషా వాసు, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నాయకులు శ్రీనివాసరావు, నరసింహారావు, వాజీద్, మాదాసు ఆదాం పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

కామేపల్లి: ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ఆధ్వర్యాన ఈ నెల 7న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని మహా సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తలింగాలలో సంస్కృతి ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే ర్యాలీలో మాదిగలు పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, సతీశ్, పాటిబండ్ల ప్రసాద్, మందా రాజు, నంద్రు వెంకన్న, కోటా రాంబాబు, గోపీ సత్యనారాయణ, వంగూరి రమేశ్, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కథా నిలయం వార్షికోత్సవం



గోధుమ రంగు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మంగాంధీచౌక్: కాళీపట్నం రామారావు శ్రీకాకుళంలో నెలకొల్పిన కథానిలయం 28వ వార్షికోత్సవాన్ని ఖమ్మం ఈస్తటిక్స్ ఆధ్వర్యాన స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం దాసరి అమరేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. తెలుగు కథకు కథానిలయం అండగా ఉంటుందన్నారు. కథానిలయం వార్షికోత్సవ నివేదికను దాసరి రామచంద్రరావు వివరిస్తూ కోటి పేజీల డిజిటలైజేషన్ పూర్తయ్యిందని, ఇందుకు మనసు ఫౌండేషన్ రాయుడు సహకరించారని తెలిపారు. అనంతరం ఖమ్మం సాహితీ వికాసంపై రచయిత రవిమారుత్, కవి,రచయిత సీతారాం మాట్లాడాక వంశీకృష్ణ రచించిన గోధుమ రంగు ఊహ పుస్తకాన్ని చక్రపాణి ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని తోట సుభాషిని పరిచయం చేశారు. అదేవిధంగా డాక్టర్ నిమ్మగడ్డ శేషగిరి రాసిన మనమెరుగని లాటిన్ అమెరికా పుస్తకాన్ని అమరేంద్ర తెలుగులోకి అనువదించగా, ఈ పుస్తకాన్ని సంగిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ముళ్లపూడి సుబ్బారావు ఈ పుస్తకాన్ని పరిచయం చేశారు. తెలంగాణ కథపై కేతు అశోక్‌కుమార్, తిరునగిరి దేవకీదేవి, సంగిశెట్టి శ్రీనివాస్‌లతో చర్చను కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు ప్రసేన నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

కూసుమంచి: మండలంలోని నాయకన్‌గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పదో తరగతి విద్యార్థులు (1988–89 బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, ఒకరికొకరి యోగక్షేమాలు తెలుసుకుని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రాజయ్య, బుచ్చయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస భట్టార్, విజయశ్రీ, దేవదానంను సత్కరించారు. పూర్వ విద్యార్థులు వడ్డెబోయిన వెంకయ్య, రవిందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, కిరణ్, హర్జా నాయక్, భవాని, కరుణశ్రీ,, మోదుగు వీరభద్రం, రవికుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.

మతం పేరుతో బీజేపీ చిచ్చు

ఖమ్మంమయూరిసెంటర్: దేశంలో బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ అల్లకల్లోలం చేస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ఆరోపించారు. ఆదివారం స్థానిక మంచికంటిహాల్‌లో మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు డి.వీరబాబు, సీహెచ్.భద్రం, భుక్యా ఉపేంద్రనాయక్, హుస్సేన్, రాజేష్, మల్లికార్జున్ రెడ్డి, కుమారి, గుమ్మడి భిక్షం పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ రశీదు పుస్తకాల పంపిణీ

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూళ్లను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లకు ట్రేడ్ లైసెన్స్ రశీదు పుస్తకాలను అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా ఆదివారం అందజేశారు. 60 డివిజన్లలో ఉన్న దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌లు పరిశీలించి, లేని వారికి లైసెన్సులు జారీ చేయాలని, ఉండి రెన్యువల్ చేయించుకోని వారికి రెండు రెట్ల జరిమాన విధించాలన్నారు.

వ్యాపార వర్గ యాదవ కమిటీ ఎన్నిక..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం మార్కెట్ ఆవరణలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం నాయకత్వంలో తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యాన యాదవుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమావేశంలో వ్యాపార వర్గ యాదవ కమిటీ, యాదవసంఘ కమిటీ, యూత్ కమిటీలను ఎన్నుకున్నారు. వ్యాపార వర్గ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా చిలకల ఆదినారాయణ, కార్యదర్శిగా సారిక పాపారావు, గౌరవధ్యక్షుడిగా వీర్ల వరప్రసాద్, సలహాదారుడిగా గుడిచుట్టూ వెంకటనారాయణలతో పాటు మరో 15మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతేకాక త్రీటౌన్ యాదవ కమిటీ అధ్యక్షుడుగా వల్లపు లింగయ్య, కార్యదర్శిగా నల్లబెల్లి గౌతమ్, గౌరవ అధ్యక్షుడిగా చెవుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రెడ్డెబోయిన కన్నయ్యలతో పాటు 27మందితో కమిటీ ఎన్నిక జరిగింది. యూత్ అధ్యక్షుడిగా తోడేటి పాపయ్య, కార్యదర్శి నాలామోతు శివలతో పాటు 18మందితో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. కాగా, యాదవులకు రూ.2లక్షల నగదు బదిలీ చేయాలని, ఇంటిగ్రేటెడ్‌మాసం దుకాణ సదుపాయం పనులు ప్రారంభించి యాదవులకు ఉపాధి కల్పించాలని, ఖమ్మం మార్కెట్‌లో వ్యాపారం చేస్తున్న యాదవులందరికీ లైసెన్స్‌లు ఇవ్వాలని కమిటీలు కోరాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బారి మాల్సూర్, కన్వీనర్ కోడి లింగయ్య, 20వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్‌లతో పాటు చిత్తారు ఇందుమతి, ముక్కాల కమల, జడ మల్లేష్, కొప్పుల నర్సింహారావు, సారిక రాము, పాల్గొన్నారు.

టీజేఎస్ జిల్లా కన్వీనర్‌గా బాబు

ఖమ్మంమామిళ్లగూడెం: టీజేఎస్ జిల్లా కన్వీనర్‌గా వర్దబోయిన బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో టీజేఎస్ ప్లీనరీ జరుగగా.. పలు తీర్మానాలు చేశారు. పార్టీ నిర్మాణం కోసం కొత్త కమిటీలను ఈ నెల 15లోగా పూర్తి చేయాలన్నారు. నగరంలో 60 డివిజన్లకు 60 మందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు, భాస్కర్‌రావు, నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

● రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్లలో గల శ్రీసీతారామాంజనేయ దేవాలయ కమిటీ చైర్మన్‌గా పొట్టపల్లి నాగేశ్వరరావును ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండేళ్ల కాల పరిమితితో చైర్మన్‌తో పాటు మరో 20మందితో దేవాలయ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు తెలిపారు.

బాలికపై బాలుడు లైంగికదాడికి యత్నం

● ఇరు వర్గాల మధ్య ఘర్షణ

నేలకొండపల్లి: బాలికపై బాలుడు లైంగిక దాడికి యత్నించగా.. రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మండలంలోని అజయ్‌తండాకు చెందిన పదహారేళ్ల బాలుడు.. ఇంటి వద్ద ఆడుకుంటున్న ఆరేళ్ల బాలికపై లైంగికదాడికి యత్నించాడు. దీంతో బాలిక కేకలు వేయడంతో బాలుడు పారిపోయాడు. ఈనేపథ్యాన బాలిక కుటుంబ సభ్యులు బాలుడి తల్లిదండ్రులతో ఇదే పని అంటూ గొడవకు దిగడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగి బాలుడి తరఫు ఇద్దరికి గాయాలయ్యాయి. బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా ఆందోళనలు

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్రం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈనెల 5న జరగనున్న దేశ వ్యాప్త ఆందోళనలో ఆర్టీసీ కార్మికులూ భాగస్వాములు కావాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మంచికంటి హాల్‌లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్పు చేస్తూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లుగా ప్రవేశ పెట్టిందని, దీనికి నిరసనగా ఆర్టీసీ కార్మికులందరూ నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండు మాధవరావు, రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు, ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య, కోశాధికారి డి.సరిత తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అలాగే, జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ను మంత్రి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి, చేనేత కులాల అభివృద్ధికి మున్ముందు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, కొండ పద్మ, బొమ్మా మాధవి, జి.సూర్యప్రకాష్‌రావు, జల్లా వెంకటేశ్వర్లు, అనాసి రాధాకృష్ణ, గజేంద్రుల నాగేశ్వరరావు, రుద్రా భిక్షం ఉదారపు సాయికుమార్, పెద్ది కొండలు, మొరం కిరణ్, ధర్నా శంకర్, ఉదారి తేజ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమామిళ్లగూడెం: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

క్యాలెండర్లు, బ్రోచర్ల ఆవిష్కరణ

ఖమ్మంఅర్బన్: నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఓ ఫంక్షన్ హాల్‌లో శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అధినేత కుంచపు రాంబాబు, డైరెక్టర్ల ఆధ్వర్యాన నూతన సంవత్సర క్యాలెండర్, నూతన వెంచర్ బ్రోచర్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డిలు జావిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాబిలి హోమ్స్ పార్టనర్స్ సైదులు, సీనియర్ డైరెక్టర్ కొండయ్య, అనంతరాములు, విజయేందర్, సునీల్‌కుమార్, అంబాల వెంకటేశ్వర్లు, రామారావు, రెడ్డి, రవి, సురేందర్, రాజు, కాజా, శ్రీకాంత్, ఉమా, శంకర్, కిట్టు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'పాలకవర్గాల నిర్ణయాలు ప్రజలపై చేస్తున్న యుద్ధం'

ఖమ్మంమయూరిసెంటర్: దేశ వ్యాప్తంగా పాలకవర్గాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజలపై చేస్తున్న యుద్ధంగా అర్థం చేసుకోవాలని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఆదివారం ఖమ్మంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి జిల్లా నాల్గవ మహాసభ స్థానిక మంచికంటి భవనంలో దురుసోజు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ప్రొఫెసర్ ఖాసీం, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాల మెప్పుకోసం, బహుళ జాతి కంపెనీల ప్రయోజనం కోసం మన పాలకవర్గాలు పాకులాడుతున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయాన వారిచ్చిన హామీలను వారే కాలరాస్తూ రాజకీయ నాయకులు, పెట్టుబడిదారులు ఈ దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. ఈ సభలో ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామాటెంకి అశోక్, ఉపాధ్యక్షుడిగా కుంజ రాగవులు, ప్రధాన కార్యదర్శిగా ఎట్టి ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా చావా రమేష్, కోశాధికారిగా ఈ.పుల్లారావు, కమిటీ సభ్యులుగా దూసోజు రమేష్, వెంకట్, కుంజా పావని, దశరథ్, వెంకట్, కృష్ణ, నాడి రామకృష్ణ, మేకల సతీష్, వెంకన్న ఎన్నికయ్యారు.

ఆకట్టుకున్న 'భూతకాలం'

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన 'భూతకాలం'నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. భూతకాలాన్ని విడిచి వర్తమానం గురించి ఆలోచించాలనే సందేశంతో ఈ నాటికను హైదరాబాద్ కళాబృందంచే నిర్వహించగా.. రచన మాడభూషి దివాకర్ బాబు, దర్శకత్వం వెంకట్ గోవాడ వహించారు. నెల నెలా వెన్నెల నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, నామా లక్ష్మీనారాయణ, రవీందర్, కొండల్‌రావు, పాపారావు, పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపు టాలెంట్ టెస్ట్

ఖమ్మంమయూరిసెంటర్: ఈ నెల 4న పదో తరగతి విద్యార్థులకు ట్యాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టాలెంట్ టెస్ట్ రాసే విద్యార్థులు 81061 46993, 96666 80674, 93981 91241 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, వంశీ, హరికృష్ణ, రోహిత్, ప్రతాప్ గోపి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలి

ఖమ్మంఅర్బన్: వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో 50 శాతం నిధులు కేటాయించి మరింత బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాగం ప్రసాద్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం రఘునాథపాలెం మండలం పరికలపోడుతండా, మల్లేపల్లి గ్రామాల్లో బానోతు బద్రు, మంకీనాయక్ అధ్యక్షతన జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు పంటలకు మద్దతు ధర, రుణమాఫీ చట్టం తీసుకురావడంతో పాటు రైతులకు పట్టా పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ సభలో మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ రవి, భాగం ప్రసాద్, శ్రీను, మంకీనాయక్ తదితరులు పాల్గొన్నారు. మహాసభ ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జెండాను సీనియర్ నాయకులు మంకీ నాయక్ ఆవిష్కరించారు. అనంతరం పరికల బోడుతండా రైతు సంఘం గ్రామ అధ్యక్షుడిగా ధరావత్ స్వామి, ప్రధాన కార్యదర్శిగా బాణావతి భద్ర, మల్లె పల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా సురభి నాగేశ్వరరావు, కార్యదర్శిగా సత్యనారాయణలతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల'డాక్టరేట్'అందుకున్న ఖమ్మంకు చెందిన కొరిపల్లి శ్రీనివాస్‌ను ఆదివారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీల ఆధ్వర్యాన ఖమ్మంలోని ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. పడిశాల వెంకన్న, కనకపుడి వీరస్వామి, కొండ వెంకట్, చెరుకుపల్లి చిన్న పాల్గొన్నారు.

అవకాశవాదులను ఓడించండి

ఖమ్మంసహకారనగర్: ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి శాసనమండలికి పంపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అవకాశవాదులను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు చావా దుర్గాభవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, బుర్రి వెంకన్న, షమి, బానోతు రాందాస్, పెనబాక సురేష్, డీఎస్.నాగేశ్వరరావు, మండవ నర్సయ్య, షేక్ ఉద్దండు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినంగా ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరన్న

ఖమ్మంఅర్బన్: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వీరన్న కోరారు. ఆదివారం నగరంలోని బంజార భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కోశాధికారి జరుపుల దేవా సింగ్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్‌నాయక్, సంఘ నాయకులు రమేష్, వీరన్న, నరేష్, భాస్కర్, నాగేశ్వరరావు, భీంజీరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సమావేశం

ఖమ్మంసహకారనగర్: టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సంఘ నేతలు చర్చించి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడం వలన జిల్లా కౌన్సిల్ సమావేశం వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన సంఘ నగర అధ్యక్షుడు చంద్రకాని రమణయాదవ్ దంపతులను టీజేఏసీ ప్రధాన కార్యదర్శి, టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, యర్రా రమేష్, బానోత్ శ్రీధర్‌సింగ్, ప్రకాష్‌రావు, కరణ్‌సింగ్, ఎస్.లలితకుమారి, తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, విజయ, ఎండీ అస్లాం, డి.నాగరాజు పాల్గొన్నారు.